# అక్షర దర్బార్

www.aksharadarbar.com voice of the people

వెల ₹5

శనివారం 23, నవంబర్ 2024 | సంపుటి :02 | సంచిక :247 | పేజీలు :06





## పోలీస్ అధికారులకు రివార్డు

- అత్యధిక కన్విక్షన్ రేట్ గా మహబూబాబాద్ జిల్లా
- గంజాయి కేసులో 11 కన్విక్షన్స్, 39 మందికి శిక్ష



## చిన్న కాళేశ్వరానికి రూ. 571 కోట్లు

5



2




# పైసలిస్తేనే పని!

## అక్రమార్జనే లక్ష్యంగా వసూళ్ల దందా..

- భూవివాదాలు, రికార్డుల్లో దొర్లిన తప్పులే ఆదాయ వనరు
- రియల్ ఎస్టేట్ వ్యాపారులు.. వెంచర్ల నిర్వాహకులే టార్గెట్
- అక్రమ సంపాదనలో ఆరితేరిన తహసీల్దార్
- కోట్లల్లో ఆస్తులు.. ఎకరాల కొద్దీ భూములు..
- రంగంలోకి నిఘా వర్గాలు..
- వెలుగుచూస్తున్న సార్ భూబాగోతాలు

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఓ తహసీల్దార్ వ్యవహా రం డిపార్ట్‌మెంట్‌లో చర్చనీయాంశమవుతోంది. ఆయన అక్రమ సంపాదనకు అంతేలేదన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. తాను విధులు నిర్వహిస్తున్న మండలం జాతీయ రహదారిలో ఉండటం, ఇక్కడ రియల్ ఎస్టేట్ వ్యాపారం జోరుగా సాగుతుండటం, పెద్ద సంఖ్యలో వెంచర్లు వెలుస్తుండటం సార్‌కు బాగా కలిసివస్తుంది. ఇదే అదునుగా భావించి భూవివాదాలు, రికార్డుల్లో దొర్లిన తప్పులను ఆసరా చేసుకొని పరిష్కారం పేర కలెక్షన్లకు పాల్పడుతున్నారన్న విమర్శలు వస్తున్నాయి. ముఖ్యంగా భూముల రిజిస్ట్రేషన్లలో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది. నాలా కన్వర్షెన్ కోసం రియల్టర్ల నుంచి రూ.లక్షల్లో ముడుపులు అందుకుంటున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. హన్మకొండ జిల్లా భీమారంలో ఆల్‌రెడీ ఇల్లు ఉన్నప్పటికీ... అక్రమ సంపాదనతో వరంగల్‌లోని ఓ ప్రైమ్ లొకేషన్‌గా చెప్పుకునే ఏరియాలో ఏకంగా 7 వందల గజాల్లో ఓ భవనం కట్టుకోవడంతోపాటు పొరుగు జిల్లాలోని హుజురాబాద్ హుస్నాబాద్ రూట్ లో 20 ఎకరాలు, ప్రస్తుతం తాను పనిచేస్తున్న మండలంలోనూ ఓ 10 ఎకరాలు సంపాదించారని ప్రభుత్వ నిఘా విభాగాలకు ఫిర్యాదులు అందాయని తెలిసింది. అంతేకాదు బినామీల పేర అనేక అక్రమాస్తులు కూడబెడుతున్న తహసీల్దార్ లీలలు ఒక్కొక్కటిగా బయటపడుతుండ టంతో తాజాగా నిఘా వర్గాలు రంగంలోకి దిగినట్లు సమాచారం. దీంతో తీగలాగితే డొంక కదిలిన చందం గా ఆఫీసర్ అక్రమాలు వెలుగు చూస్తున్నట్లు తెలిసింది.

— అక్షర దర్బార్, ప్రత్యేక ప్రతినిధి

# నిద్రమత్తులో సింగరేణి విజిలెన్స్!

సింగరేణి కార్మికులు ఎవరైనా తెలిసి తెలియక ఏదైనా చిన్న తప్పు చేస్తే ఆగ మేఘాల మీద వచ్చి విచారణలు జరిపి చార్జి షీట్లు, సస్పెండ్ చేయాలని ఉన్నతాధికారులకు సిఫారసు చేసే సింగరేణి విజిలెన్స్ విభాగం అధికారులు భూపాలపల్లి ఏరియాలో విలువైన సింగరేణి భూమిని ఆక్రమించుకొని పక్కా భవనాలు నిర్మించి ఆక్రమణదారులు సంవత్సరానికి రూ.లక్షల్లో అద్దెకిస్తున్న సింగరేణి విజిలెన్స్ విభాగం అధికారులు భూపాలపల్లి ఏరియాలో జరిగిన ఈ కబ్జా పర్వం వైపు కనీసం కన్నెత్తి చూడడం లేదు.

— అక్షరదర్బార్,
జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి



4

విలువైన సింగరేణి భూములు కబ్జా

- కబ్జా వైపు కన్నెత్తి చూడని సింగరేణి అధికారులు
- ఇదే అదునుగా భూపాలపల్లి ఏరియాలో రెచ్చిపోతున్న భూ కబ్జాదారులు
- తాజాగా సమగ్ర సర్వే నిర్వహిస్తే మరిన్ని అక్రమాలు వెలుగులోకి....
- చర్చనీయాంశమైన 'అక్షరదర్బార్' కథనం

## టెక్నాలజీ వాడిన దొంగలు



- సాంకేతిక పరిజ్ఞానం ద్వారా చోరీ కోసం రాయపర్తి ఎస్బీఐ ఎంపిక
- పలుమార్లు రెక్కీ నిర్వహించి చోరీకి పక్కా ప్లాన్
- పోలీసులకు సవాల్ గా మారిన ఎస్బీఐ చోరీ కేసు

5

# రికార్డు బ్రేక్..



- వయనాడ్ నుంచి ప్రియాంకగాంధీ ఘన విజయం
- 4, 08.036 ఓట్ల మెజార్టీతో గెలుపు
- కాంగ్రెస్ శ్రేణుల్లో నయా జోష్..

03

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక



- అక్రమార్జనే లక్ష్యంగా వసూళ్ల దందా..
- భూవివాదాలు, రికార్డుల్లో దొర్లిన తప్పులే ఆదాయ వనరు
- రియల్ ఎస్టేట్ వ్యాపారులు.. వెంచర్ల నిర్వాహకులే టార్గెట్
- అక్రమ సంపాదనలో ఆరితేరిన తహసీల్దార్
- కోట్లల్లో ఆస్తులు.. ఎకరాల కొద్దీ భూములు..
- రంగంలోకి నిఘా వర్గాలు..
- వెలుగుచూస్తున్న సార్ భూబాగోతాలు

# పైసలిస్తేనే పని!

**అక్షర దర్బార్, ప్రత్యేక ప్రతినిధి:**

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఓ తహసీల్దార్ వ్యవహారం డిపార్ట్మెంట్‌లో చర్చనీయాంశమవుతోంది. ఆయన అక్రమ సంపాదనకు అంతేలేదన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. తాను విధులు నిర్వహిస్తున్న మండలం జాతీయ రహదారిలో ఉండటం, ఇక్కడ రియల్ ఎస్టేట్ వ్యాపారం జోరుగా సాగుతుండటం, పెద్ద సంఖ్యలో వెంచర్లు వెలుస్తుండటం సార్‌కు బాగా కలిసివస్తుంది. ఇదే అదునుగా భావించి భూవివాదాలు, రికార్డుల్లో దొర్లిన తప్పులను ఆసరా చేసుకొని పరిష్కారం పేర కలెక్షన్లకు పాల్పడుతున్నారన్న విమర్శలు వస్తున్నాయి. ముఖ్యంగా భూముల రిజిస్ట్రేషన్లలో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది. నాలా కన్వర్షన్ కోసం రియల్టర్ల నుంచి రూ.లక్షల్లో ముడుపులు అందుకుంటున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. హన్మకొండ జిల్లా భీమారంలో ఆల్‌రెడీ ఇల్లు ఉన్నప్పటికీ... అక్రమ సంపాదనతో వరంగల్‌లోని ఓ ప్రైమ్ లొకేషన్‌గా చెప్పుకునే ఏరియాలో ఏకంగా 7 వందల గజాల్లో ఓ భవనం కట్టుకోవడంతోపాటు పొరుగు జిల్లాలోని హుజురాబాద్– హుస్నాబాద్ రూట్ లో 20 ఎకరాలు, ప్రస్తుతం తాను పనిచేస్తున్న మండలంలోనూ ఓ 10 ఎకరాలు సంపాదించారని ప్రభుత్వ నిఘా విభాగాలకు ఫిర్యాదులు అందాయని తెలిసింది. అంతేకాదు బినామీల పేరు అనేక అక్రమాస్తులు కూడబెడుతున్న తహసీల్దార్ లీలలు ఒక్కొక్కటిగా బయటపడుతుండ టంతో తాజాగా నిఘా వర్గాలు రంగంలోకి దిగినట్లు సమాచారం. దీంతో తీగలాగితే డొంక కదిలిన చందం గా ఆఫీసర్ అక్రమాలు వెలుగు చూస్తున్నట్లు తెలిసింది.

**- అదే అదునుగా..**

ఉమ్మడి వరంగల్ నుంచి కొత్తగా ఏర్పడిన ఓ జిల్లా కేంద్రంలో విధులు నిర్వహించిన సమయంలో డిపార్ట్మెంట్‌లోని లొసుగులను అడ్డుపెట్టుకొని ఆ తహసీల్దార్ తన హవా కొనసాగించారన్న ఆరోపణలు ఉన్నాయి. తర్వాత జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలోని ఓ కీలక విభాగంలో విధులు నిర్వహించారు. ఆ సమయంలోనూ తనదైన స్టైల్‌లో చక్రం తిప్పినట్లు తెలుస్తోంది. ఉన్నతాధికారుల అండతో అందినకాడికి దండుకున్నట్లు తెలుస్తోంది. తర్వాత పక్క మండలానికి ట్రాన్స్‌ఫర్‌పై వెళ్లిన ఆయనకు కాసుల పంట పండుతున్నట్లు సమాచారం. ప్రస్తుతం పనిచేస్తున్న మండలం పొరుగు జిల్లా సరిహద్దులో హైవేపై ఉండటం, రియల్ ఎస్టేట్ వ్యాపారం జరుగుతుండటంతో సెటిల్ మెంట్, క్లియరెన్స్, నాలా కన్వర్షన్ పేర వ్యాపారులు, భూముల యజమానుల నుంచి రూ.లక్షల్లో ముడుపులు తీసుకుంటున్నారనే ఆరోపణలు గుప్పుముంటున్నాయి. వ్యవసాయ భూములు వ్యవసాయేతర భూములుగా మార్చడంలో తహసీల్దారేదే కీలక పాత్ర కావడంతో సార్ ఓ రేంజ్‌లో చేతివాటం ప్రదర్శిస్తున్నట్లు ప్రచారంలో ఉంది. ఈ క్రమంలోనే ఇటీవల ఓ 20 ఎకరాల మామిడి తోట వివాదానికి సంబంధించి క్లియరెన్స్ కోసం యజమాని అప్రోచ్ అయితే .. సమస్య పరిష్కారం కోసం రూ. 50 లక్షలు డిమాండ్ చేసినట్లు నిఘా వర్గాల దృష్టికి వచ్చినట్లు తెలిసింది. అదే మండలంలో మరో 14 ఎకరాలకు వ్యవసాయ భూమి నాలా కన్వర్షన్ కోసమూ రూ. 50 లక్షలు డిమాండ్ చేయగా.. అందులో కొంత అమౌంట్ ముట్టిందని, పని మొత్తం పూర్తయిన తర్వాత మిగిలిన అమౌంట్ అందేలా డీల్ కుదిరిందనే సమాచారం నిఘా వర్గాలకు చేరినట్లు తెలుస్తోంది.

## రిటైర్డ్ కార్మికుల ఖాతాలో రూ.18.27 కోట్లు

- ఈనెల 27న దీపావళి బోనస్ జమ
- సింగరేణి సీఎండీ ఎన్.బలరాం వెల్లడి



అక్షర దర్బార్ జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి: సింగరేణి సంస్థలో 2023–24 ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ 1, 2024 నుంచి అక్టోబరు 24, 2024 మధ్యలో పనిచేసి రిటైర్ అయిన కార్మికులకు సంబంధించిన పర్ఫార్మెన్స్ లింక్డ్ రివార్డు స్కీమ్( దీపావళి బోనస్) సొమ్మును విడుదల చేస్తున్నామని, ఈనెల 27వ తేదీన వారి ఖాతాల్లో బోనస్ సొమ్ము జమ అవుతుందని సింగరేణి సీఎండీ ఎన్ . బలరామ్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రిటైర్ అయిన 2,754 మంది కార్మికులకు దీపావళి బోనస్ కింద ఒక్కొక్కరికి గరిష్ఠంగా 93,750 రూపాయలు చొప్పున మొత్తం 18 కోట్ల 27 లక్షల రూపాయలను విడుదల చేసినట్లు తెలిపారు. ఈ నెల 27న రిటైర్డు కార్మికుల ఖాతాల్లో జమ చేయడానికి తగు ఏర్పాట్లు చేయాలని ఆయన ఆర్థిక , సిబ్బంది వ్యవహారాల శాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు.



పాఠశాలలో సమస్యలపై ఆరా తీస్తున్న డీఈవో రాజేందర్

## కస్తూర్బా పాఠశాలలో డీఈవో ఆకస్మిక తనిఖీ

అక్షర దర్బార్, మల్హర్ : మండలంలోని అన్ని ప్రభుత్వ జిల్లా పరిషత్, మోడల్ స్కూల్,కేజీబీవీ పాఠశాలల్లో పదిలో వందశాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు చర్యలు చేపట్టాలని భూపాలపల్లి డిఈఓ రాజేందర్ ఆదేశించారు. శనివారం దుబ్బపేటలోని కస్తూర్బా ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థినిలకు మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా అనే వివరాలను విద్యార్థులను అడిగి తెలుసుకోన్నారు.పదవ తరగతి ప్రత్యేక తరగతులు జరుగుతున్నాయా లేదా పదవ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించడానికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు అనే విషయాలను స్పెషల్ ఆఫీసర్ మహేశ్వరిని ఆరా తీశారు. కార్యక్రమంలో ప్లానింగ్ కోఆర్డినేటర్ రాజగోపాల్, సీఆర్పీ సమ్మయ్య, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

### బాలికల వసతి గృహం సందర్శన

అక్షర దర్బార్, మహాదేవపూర్ : మండల కేంద్రంలోని ఎస్సీ బాలికల వసతి గృహాన్ని ఎంపీడీవో వెంకటేశ్వర్లు శనివారం సందర్శించారు. వసతి గృహంలో వసతులు, భోజనం మెనూ ప్రకారం అందుతుందా లేదా అని ఏవైనా సమస్యలు ఉన్నాయా అంటూ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అలాగే పాఠశాలలో సౌకర్యాలపై ఉపాధ్యాయులను ఆరా తీశారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.

నర్సింహులపేట తహసీల్దార్ నాగరాజుకు వినతిపత్రం అందజేస్తున్న సీఐటీయూ నాయకులు





## ధరల నియంత్రణలో ప్రభుత్వాలు విఫలం

- సామాన్యులకు దక్కని ఊరట
- సామాన్యులకు గుదిబండగా మారిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానం

అక్షర దర్బార్, నర్సింహులపేట : నర్సింహులపేట కార్మిక కర్షక జేఏసీ ఆధ్వర్యంలో శనివారం తహసీల్దార్ నాగరాజుకు వినతిపత్రం ఇచ్చారు. సిఐటియు జిల్లా నాయకులు గునిగంటి మోహన్ మాట్లాడుతూ.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాయని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక రైతు ప్రజావ్యతిరేక బడ్జెటును సవరించాలన్నారు. నాలుగు లేబర్ కోడ్ బిల్లులను విద్యుత్ సవరణ 2022 బిల్లును రద్దు చేయాలన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షుడు సోమిరెడ్డి, కార్యదర్శి బానోతు సర్వన్, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మందుల యాకూబ్, బండపెల్లి వెంకటేశ్వర్లు, పల్లెల పాపారావు తదితరులు పాల్గొన్నారు

## బైక్ అదుపు తప్పి యువకుడికి గాయాలు

అక్షర దర్బార్ జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి: భూపాలపల్లి మండలం చికినపెల్లి –రాంపూర్ రహదారిలో శనివారం బైక్ అదుపు తప్పిన ఘటనలో కొత్తరేగులగూడెం గ్రామానికి చెందిన శ్రీధర్ రెడ్డికి తీవ్ర గాయాలయ్యాయి. గ్రామస్తుల కథనం ప్రకారం చికినపెల్లి గ్రామ సమీపంలోని మూలమలుపు వద్ద బైక్ అదుపు తప్పి చెట్ల పొదల్లోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో శ్రీధర్ రెడ్డి తీవ్రంగా గాయపడగా, స్థానికులు గమనించి 108 కి సమాచారం అందించగా చికిత్స నిమిత్తం భూపాలపల్లి వంద పడకల ఆసుపత్రికి తరలించారు.





విద్యార్థులతో మాట్లాడుతున్న వరంగల్ కలెక్టర్ సత్యశారద



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య

# విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలి

### వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద

అక్షరదర్బార్, వరంగల్: ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారం అందించాలని కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. మట్టెవాడ, గిర్మాజీపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీచేసిన కలెక్టర్ మధ్యాహ్న భోజనం అమలుతీరును పరిశీలించారు. ఆయా పాఠశాలల్లో ఏర్పాటు చేసిన కంప్లైంట్స్ బాక్స్ తోపాటు అందులో ఉన్న కంప్లైం ట్స్ స్వయంగా పరిశీలించారు. మధ్యాహ్న భోజన పథకంలో ఆహారం సరిగా వండడంలేదని ఫిర్యాదు అందగా పరిశీలించి అందుకు గల కారణాలను తెలుసుకోవాలని డీఈవో జగదీశ్వర్‌ను ఆదేశించారు. తనిఖీల్లో వరంగల్ తాహసీల్దార్ ఇక్బాల్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

### నాణ్యమైన భోజనం అందించాలి : కలెక్టర్ ప్రావీణ్య

హనుమకొండ: ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం, గురుకులాలు, కేజీబీవీలు, హాస్టల్స్, అంగన్వాడీ కేంద్రాల్లో విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించే విధంగా చర్యలు చేపట్టాలని హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో పాఠశాలలు, హాస్టల్స్ విద్యార్థులకు అందించే భోజనంపై వివిధ శాఖల అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. భోజనం అందించే ప్రాంతంతోపాటు వంట పాత్రలు పరిశుభ్రంగా ఉండాలన్నారు. విద్యార్థులకు అందించే నాణ్యమైన పౌష్టికాహార భోజనంపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు.

# కేటీఆర్‌పై క్రిమినల్ పిటిషన్

- నాంపల్లి స్పెషల్ కోర్టును ఆశ్రయించిన వ్యాపారవేత్త సృజన్ రెడ్డి
- అమృత్ టెండర్లపై నిరాధార ఆరోపణలు చేశారంటూ ఫిర్యాదు



అక్షరదర్బార్, హైదరాబాద్: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌పై హైదరాబాద్ నాంపల్లి స్పెషల్ కోర్టులో క్రిమినల్ పిటిషన్ దాఖలైంది. కేటీఆర్‌పై వ్యాపారవేత్త సూదిని సృజన్ రెడ్డి క్రిమినల్ పిటిషన్ ఫైల్ చేశారు. అమృత్ టెండర్లపై నిరాధారమైన ఆరోపణలు చేస్తుండడంతో తాను కోర్టుకెక్కినట్లు సృజన్ రెడ్డి తెలిపారు. అమృత్ టెండర్ల విషయంలో ప్రజలను తప్పుదారి పట్టించేలా ఎమ్మెల్యే కేటీఆర్ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారంటూ సృజన్ రెడ్డి పిటిషన్ వేశారు. 2011లో శోధ కన్‌స్ట్రక్షన్స్ ప్రారంభమయ్యిందని, ఆ కంపెనీకి ఎండీగా కందాల దీప్తిరెడ్డి వ్యవరిస్తున్నారని తెలిపారు. ఆ సంస్థలో తనకు ఎటువంటి షేర్లు లేవని చెప్పారు. కనీసం తాను కంపెనీ డైరెక్టర్ కూడా కాదని స్పష్టంచేశారు. అయితే శోధ కన్‌స్ట్రక్షన్స్‌తో తనను లింక్ చేస్తూ కేటీఆర్ అందర్నీ తప్పుదారి పట్టిస్తున్నారంటూ సృజన్ రెడ్డి ఫిర్యాదులో పేర్కొన్నారు. అమృత్–2లో ప్యాకేజీ–1 కాంట్రాక్ట్‌ను ఏఎమ్ఆర్–శోధ–ఐహెచ్‌పీ జాయింట్ వెంచర్ కింద దక్కించుకున్నారని ఆయన తెలిపారు.



# రికార్డు బ్రేక్..

- వయనాడ్ నుంచి ప్రియాంకగాంధీ ఘన విజయం
- 4, 08.036 ఓట్ల మెజార్టీతో సమీప ప్రత్యర్థి సత్యన్ పై గెలుపు
- కాంగ్రెస్ శ్రేణుల్లో నయా జోష్..

అక్షరదర్బార్, వయనాడ్: కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంక గాంధీ తొలిసారి ప్రత్యక్ష ఎన్నికల్లోకి దిగి సంచలన విజయం సొంతం చేసుకున్నారు. కేరళలోని వయనాడ్ నుంచి తొలిసారి పోటీచేసి అఖండ విజయం సాధించారు. ఇవాళ వెలువడిన ఫలితాల్లో ఆది నుంచి జోరుకనబరుస్తూ ఆఖరి వరకు దూకుడు కనబర్చారు. తన సమీప ప్రత్యర్థి బీజేపీ తరఫున పోటీచేసిన నవ్య హరిదాస్‌కు డిపాజిట్ గల్లంతు చేశారు. సీపీఎం అభ్యర్థి సత్యన్ మొకేరిని ఓడించారు. ఈ ఎన్నికల్లో తన సోదరుడు రాహుల్ గాంధీ రికార్డునే బ్రేక్ చేశారు. 4, 08.036 ఓట్ల మెజార్టీతో సంచలన విజయం నమోదుచేశారు.

### అన్న రికార్డు బ్రేక్..

2024 లోక్‌సభ ఎన్నికల్లో రాహుల్ గాంధీ వయనాడ్ నుంచి పోటీచేసి 3,64,653 ఓట్ల ఆధిక్యం పొందారు. రాహుల్‌కు మొత్తం 6,47,445 ఓట్లు పోలయ్యాయి. సీపీఐ అభ్యర్థి అన్నీ రాజాకు 2,83,023 ఓట్లు పోలవగా.. బీజేపీ అభ్యర్థి కె.సురేంద్రన్‌కు 1,41,045 ఓట్లు మాత్రమే వచ్చాయి. కాగా 2019లో రాహుల్ గాంధీకి సుమారు 4 లక్షల మెజార్టీ లభించింది.

# 'శ్రీ చైతన్య'లో విద్యార్థి ఆత్మహత్య

- ఫ్యాన్ కు ఉరివేసుకొని బలవన్మరణం
- యాజమాన్యం వేధింపులే కారణమని తల్లిందండ్రులు, విద్యార్థి సంఘాల ఆందోళన

అక్షరదర్బార్, హైదరాబాద్: శ్రీచైతన్య కాలేజీలో విషాదం చోటుచేసుకుంది. హాస్టల్ గదిలో ఉరేసుకుని విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ విషాదకర సంఘటన మియాపూర్ శ్రీ చైతన్య బాయ్స్ జూనియర్ కాలేజీలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. ఏపీలోని విజయవాడకు చెందిన కౌశిక్ రాఘవ (17) అనే విద్యార్థి ఎంపీసీ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. ఈక్రమంలో శనివారం అర్ధరాత్రి ఫ్యాన్‌కు ఉరివేసుకొని బలవన్మరణం చెందాడు. విద్యార్థి మృతిని కాలేజీ యాజమాన్యం గోప్యంగా ఉంచారు. దీంతో విద్యార్థి తల్లిదండ్రులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తూ కాలేజీ ముందు ఆందోళన చేపట్టారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కాగా... శ్రీచైతన్య కళాశాలలో విద్యార్థులను తీవ్ర ఒత్తిడికి గురి చేస్తున్నారని, మానసిక ఒత్తిడిని తట్టుకోలేక విద్యార్థులు అర్ధాంతరంగా తనువులు చాలిస్తున్నారని విద్యార్థి సంఘాల నేతలు మండిపడుతున్నారు. కాలేజీ యాజమాన్యంపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# డబ్బులు తీసుకుంటే జైల్లో పెట్టిస్తా..

- అర్హులకు రెండు పడకల ఇండ్లు ఇచ్చే బాధ్యత నాది
- ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి
- అంబేద్కర్ నగర్, జితేందర్ నగర్ పర్యటన



అక్షరదర్బార్, హనుమకొండ : డబ్బులు ఇచ్చిన వాళ్లకు, అనర్హులకు ఇండ్లురావు. మా పార్టీ వాళ్లైనా.. ప్రతిపక్ష పార్టీ వాళ్ళైనా డబ్బులు తీసుకుంటే సహించేది లేదు.. ఇళ్ల పేరుతో డబ్బులు తీసుకొని తిరిగి ఇవ్వని వాళ్లను బాజాప్తా జైల్లో పెట్టిస్తా.. అని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హెచ్చరించారు. పశ్చిమ నియోజకవర్గం పరిధిలో నిర్మించిన రెండు పడకల ఇళ్లను అర్హులైన లబ్దిదారులకు ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారంగా అందిస్తానని హామీ ఇచ్చారు. శనివారం హనుమకొండలోని అంబేద్కర్ నగర్, జితేందర్ నగర్ లో పర్యటించిన ప్రజల అవాస గృహాలను పరిశీలించారు. నిర్మాణం చేపట్టి చాలా ఏళ్లైనా తమ స్వార్ధ రాజకీయాల కోసం, దళారుల లబ్ది కోసం జాప్యం చేశారని మండిపడ్డారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ... నాలుగు నుంచి ఐదు సార్లు కలెక్టర్, ఎంపీతో చర్చలు జరిపాం.. రాష్ట్రవ్యాప్తంగా రెండు పడకల ఇళ్లకు ప్రభుత్వం కొత్త విధి విధానాలను రూపొందిస్తున్న క్రమంలో కొద్దిగా జాప్యం జరిగిన మాట వాస్తవం అని నాయిని అన్నారు. గతంలో చాలా సందర్భాల్లో చెప్పిన.. మా ప్రజా ప్రభుత్వం తెరిచిన పుస్తకం లాగా పరిపాలన కొనసాగిస్తుందని ఆయన స్పష్టంచేశారు.

శనివారం
23.11.2024
www.aksharadarbar.com
అక్షర దర్బార్ voice of the people తెలుగు దినపత్రిక



- విలువైన సింగరేణి భూములు కబ్జా
- కబ్జా వైపు కన్నెత్తి చూడని సింగరేణి అధికారులు
- ఇదే అదునుగా భూపాలపల్లి ఏరియాలో రెచ్చిపోతున్న భూ కబ్జాదారులు
- తాజాగా సమగ్ర సర్వే నిర్వహిస్తే మరిన్ని అక్రమాలు వెలుగులోకి....
- సింగరేణియుల్లో సర్వత్రా చర్చనీయాంశమైన 'అక్షరదర్బార్' కథనం



## నిద్రమత్తులో సింగరేణి విజి'లెన్స్'!

అక్షరదర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : సింగరేణి కార్మికులు ఎవరైనా తెలిసి తెలియక ఏదైనా చిన్న తప్పు చేస్తే ఆగ మేఘాల మీద వచ్చి విచారణలు జరిపి చార్జి షీట్లు, సస్పెండ్ చేయాలని ఉన్నతాధికారులకు సిఫారసు చేసే సింగరేణి విజిలెన్స్ విభాగం అధికారులు భూపాలపల్లి ఏరియాలో విలువైన సింగరేణి భూమిని ఆక్రమించుకొని పక్కా భవనాలు నిర్మించి ఆక్రమణదారులు సంవత్సరానికి రూ.లక్షల్లో అద్దెకిస్తున్న సింగరేణి విజిలెన్స్ విభాగం అధికారులు భూపాలపల్లి ఏరియాలో జరిగిన ఈ కబ్జా పర్వం వైపు కనీసం కన్నెత్తి చూడడం లేదు. ఎక్కడనో మారుమూలన కాదు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నడి ఒడ్డున సింగరేణి భూ కబ్జా జరిగి విలువైన సింగరేణి భూమిని ఆక్రమించి దర్జాగా భూ కబ్జాదారులు భవనాలు నిర్మించుకున్నారు. ఈ భూకబ్జా పర్వం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ నుండి కేటీకే 1వ గని (సుభాష్ కాలనీ) రోడ్డు సమీపంలోనే జరిగింది. ఈ విషయమై 'అక్షరదర్బార్' లో ప్రచురుతమైన 'సింగరేణి భూమి అన్యాక్రాంతం' కథనం సింగరేణియుల్లో సర్వత్రా చర్చనీయాంశమైంది. సింగరేణి భూమి కబ్జాకు గురైన సుభాష్ కాలనీ రోడ్డు మార్గం నుండే కేటీకే ఓసిపి-2, కేటీకే 1 వ గనులకు భూపాలపల్లి ఏరియా ఉన్నతాధికారులు పర్యవేక్షణ నిమిత్తం నిత్యం వెళ్లి వస్తుంటారు. కేటీకే ఓసీపీ-2, కేటీకే 1వ గనులలో అవినీతి అక్రమాలు జరిగినట్లు ఫిర్యాదులు వచ్చిన సమయంలో ఇదే రోడ్డు నుండి సింగరేణి విజిలెన్స్ విభాగం అధికారులు కూడా వెళ్లి వస్తుంటారు రోడ్డు నుండి వెళ్తుంటే సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్ సిసిఎల్) అని రాసి ఉండే పెద్ద హద్దురాళ్లు కూడా వేసి కనిపిస్తుంటాయి. సింగరేణి హద్దురాళ్లు దాటి వచ్చి సింగరేణి భూమిని ఆక్రమించుకొని అక్రమంగా నిర్మించిన భవనాలు చాలా స్పష్టంగా కనిపిస్తుంటాయి. అయినప్పటికీ ఇటు భూపాలపల్లి ఏరియా సింగరేణి ఉన్నతాధికారులు కానీ, అటు సింగరేణి విజిలెన్స్ విభాగం అధికారులు కూడా ఈ కబ్జా పర్వాన్ని పట్టించుకోకపోవడంలో అంతర్యం ఏమిటని సింగరేణి కార్మిక వర్గంలో సర్వత్రా చర్చ జరుగుతుంది. ఇంత పెద్ద ఎత్తున సింగరేణి భూమి కబ్జా గురైన కనీసం సింగరేణి అధికారులు పట్టించుకోవడం లేదంటే ఇందులో ఏదో పెద్ద మతలబే దాగి ఉందని సింగరేణి కార్మిక వర్గంతో పాటు జిల్లా కేంద్రంలోని ప్రజల్లో కూడా చర్చ జరుగుతుంది. ఇంత దర్జాగా రోడ్డు పక్కన సింగరేణి భూమి కబ్జా చేసి అక్రమంగా భవనాలు నిర్మించుకుంటేనే సింగరేణి అధికారులు పట్టించుకోవడం లేదని విషయం తెలిసి, భూపాలపల్లి ఏరియాలోని ఇతర ప్రాంతాలలో కూడా పలువురు సింగరేణి భూములను కబ్జా చేయడానికి వెనుకాడడం లేదని తెలుస్తుంది. భూపాలపల్లి ఏరియాలోని కృష్ణ కాలనీ సమీపంలో సింగరేణి భూమి పెద్ద ఎత్తున కబ్జా గురైనట్లు కార్మికులు చెప్తున్నారు. ఇదే కాకుండా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఉన్న ఓ అసోసియేషన్ భవనం కొంత భాగము సింగరేణి భూమిలోనే ఉన్నట్లు సమాచారం మరికొందరు ప్రైవేటు వ్యక్తులు కూడా సింగరేణి భూమిని పలుచోట్ల యదేచ్ఛగా ఆక్రమించుకున్నట్లు సమాచారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున గిరి గిరి నడిపిన ఓ ప్రైవేటు వడ్డీ వ్యాపారి కేటికే 5 వ గని భాస్కర్ గడ్డ ప్రాంతంలో కొన్ని ఎకరాల ప్రైవేటు భూమిని కొనుగోలు చేశాడు. సదరు కొనుగోలు చేసిన ప్రైవేటు భూమికి ఆనుకొని ఉన్న సింగరేణి భూమిని కొంత మొత్తం సదరు ప్రైవేటు వడ్డీ వ్యాపారి ఆక్రమించుకున్నట్లు సమాచారం ఇదే కాకుండా కేటీకే యైటింక్లై న్ రోడ్డులో కొన్నిచోట్ల అదేవిధంగా ఘనపురం మండలంలో పలుచోట్ల సింగరేణి భూమి అన్యకాంతమైనట్లు సమాచారం.

### సర్వే నిర్వహిస్తే మరిన్ని భూఆక్రమణలు

భూపాలపల్లి ఏరియాలో సింగరేణి సంస్థ భూములు పరిరక్షించబడాలంటే సింగరేణి యాజమాన్యం తాజాగా సమగ్ర సర్వే నిర్వహిస్తే మరిన్ని సింగరేణి భూ అక్రమణలు వెలుగు చూస్తాయని, ఈ దిశగా సింగరేణి సీఅండ్ ఎండీ, డైరెక్టర్లు దృష్టి సాధించాలని భూపాలపల్లి ఏరియా ఆవిర్భావం నుండి పనిచేస్తున్న పలువురు సీనియర్ సింగరేణి కార్మికులు అభిప్రాయపడుతున్నారు

### వేగవంతంగా భూముల ధరలకు రెక్కలు

రాష్ట్ర రాజధాని హైదరాబాద్ తోపాటు వరంగల్ నగరాల కంటే జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో భూముల ధరలు గత పది సంవత్సరాల నుండి అమాంతం పెరిగాయి. ఈ ప్రాంతంలో సింగరేణి బొగ్గు గనులు జెన్ కో విస్తరించి పారిశ్రామికంగా దినం దినం అభివృద్ధి చెందడంతో పాటు భూపాలపల్లి మునిసిపాలిటీగా రూపాంతరం చెంది తదనంతరము జిల్లా కేంద్రం కూడా కావడంతో భూపాలపల్లి ప్రాంతంలో భూముల ధరలకు అమాంతం పెరిగాయి. హైదరాబాద్, వరంగల్ నగరాలకు కంటే అధిక రేట్లు భూపాలపల్లి ప్రాంతంలో భూముల ధరలు పెరిగాయి. దీంతో ఈ ప్రాంతంలోని భూమికి డిమాండ్ పెరిగింది. భూముల ధరలకు రెక్కలు రావడంతో భూ కబ్జాదారుల కన్ను సింగరేణి భూములపై పడింది. తమకు అందిన చోటల్లా సింగరేణి భూములను పలువురు ప్రైవేటు వ్యక్తులు ఆక్రమించుకున్నట్లు సమాచారం. రూ.కోట్ల విలువ చేసే సింగరేణి భూమి పరిరక్షించబడాలంటే తాజాగా సమగ్ర సర్వే నిర్వహించి పూర్తిస్థాయిలో హద్దురాళ్ళు పాతాలని అదే సమయంలో కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకుంటూనే మరో మారు సింగరేణి భూమిని ఆక్రమించాలంటేనే భయపడి పోతారని సింగరేణి కార్మికులు అభిప్రాయపడుతున్నారు. ఈ దిశగా సింగరేణి ఉన్నతాధికారులు చర్యలు చేపడతారని ఆశిద్దాం.

## మావోయిస్టులు డౌన్ డౌన్

- ఇన్ ఫార్మర్ నెపంతో అమాయకులను హత్యచేయడం దారుణం
- ఏటూరునాగారంలో ఆదివాసీల సంఘాల నిరసన ర్యాలీ..

అక్షరదర్బార్, ములుగు: మావోయిస్టుల దుశ్చర్యను నిరసిస్తూ ములుగు జిల్లా ఏటూరునాగారం మండలకేంద్రంలో ఆదివాసీ సంఘాల నాయకులు, ఆదివాసీలు పెద్ద ఎత్తున నిరసన ర్యాలీ చేపట్టాయి. అనంతరం ధర్నా.. రాస్తారోకో నిర్వహించారు. వై జంక్షన్ నుంచి బస్టాండ్ వరకు చేపట్టిన ర్యాలీలో మావోయిస్టులు డౌన్‌డౌన్ అంటూ పెద్దపెట్టున నినాదాలు చేశారు. అమాయక ఆదివాసీలను చంపడమే మావోయిస్టు సిద్ధాంతమా అంటూ బ్యానర్లు, ప్లకార్డులు ప్రదర్శించారు. వాజేడు మండలం పెనుగోలు గ్రామానికి చెందిన ఇద్దరు ఆదివాసీలను ఇన్‌ఫార్మర్ నెపంతో మావోయిస్టులు హత్య చేయడం దారుణమని మండిపడ్డారు.



రహదారిపై నిరసన తెలుపుతున్న ఆదివాసీ ప్రజలు

## బంగారం చోరీ కేసులో నిందితుల అరెస్ట్

అక్షర దర్బార్, దుగ్గొండి : దుగ్గొండి మండలం గిర్నిబావిలో ఈనెల 14న జరిగిన బంగారం చోరీ కేసులో ఆరుగురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్ తరలించినట్లు దుగ్గొండి సీఐ సాయి రమణ శనివారం తెలిపారు. వరంగల్ జిల్లా కాశి బుగ్గకు చెందిన కేశపోయిన రంజిత్ అలియాస్ డిబ్బు, తాటికాయలు రంజిత్ అలియాస్ బన్నీ, మేకల నిఖిల్ తో పాటు ముగ్గురు మైనర్ బాలురు జల్సాలకు అలవాటు పడి పలు చోరీలకు పాల్పడుతున్నట్లు ఆయన తెలిపారు. శనివారం మండలంలోని గిర్ని బావి వద్ద వాహన తనిఖీ నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా ఉన్న కారును తనిఖీచేయగా నిందితులు పారిపోయే ప్రయత్నంలో వారిని పట్టుకుని విచారించారు. గిర్నిబావిలో జరిగిన చోరీ కేసు నేరాన్ని ఒప్పుకున్నట్లు సిఐ తెలిపారు. నిందితుల వద్ద నుండి కారు, బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. బంగారం చోరీ కేసులో ప్రతిభ కనపరిచి కేసును ఛేదించిన దుగ్గొండి ఎస్సై నీలోజు వెంకటేశ్వర్లు కానిస్టేబుళ్లు రంజిత్, శ్రీనివాస్, రాకేష్, శేఖర్, పూర్ణచందర్ ను నర్సంపేట ఏసీపీ కిరణ్ కుమార్, దుగ్గొండి రూరల్ సిఐ సాయి రమణ అభినందించారు.

## మేయర్ ను కలిసిన బల్దియా కాంట్రాక్టర్స్

- నూతనంగా ఎన్నికైన హన్మకొండ సివిల్ కాంట్రాక్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గం

అక్షరదర్బార్, వరంగల్: ఇటీవల నూతనంగా ఎన్నికైన బల్దియా హన్మకొండ సివిల్ కాంట్రాక్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు శనివారం నగర మేయర్ గుండు సుధారాణిని బల్దియా ప్రధాన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. వివిధ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయించడంలో కృషి చేసిన మేయర్ కు ఈ సందర్భంగా కార్యవర్గ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం తాము ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కాంట్రాక్టర్లు మేయర్ కు విన్నవించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు మేయర్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కర్రు రమేష్, ప్రధాన కార్యదర్శి గొలుసుల సంపత్, ఉపాధ్యక్షులు గుగులోతు సంతోష్ నాయక్, గండి కోట రాజు, సెక్రటరీ అప్పాల శ్రీనివాస్, ట్రెసరర్ పంచగిరి మాధవ శంకర్ ఇతర కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# చిన్న కాళేశ్వరానికి రూ. 571 కోట్లు

**ప్రాజెక్ట్ పనులకు పరిపాలన అనుమతులు : మంత్రి శ్రీధర్ బాబు**

- 45 వేల ఎకరాలకు అందనున్న సాగునీరు
- ఇరిగేషన్ మినిస్టర్ ఉత్తమ్ తో ఐటీ మినిస్టర్ శ్రీధర్ బాబు భేటీ



సమావేశంలో పాల్గొన్న మంత్రులు ఉత్తమ్, శ్రీధర్ బాబు

అక్షర దర్బార్, కాటారం : మంథని నియోజకవర్గ ప్రజల జల ఆకాంక్షయినా చిన్న కాళేశ్వరం ప్రాజెక్ట్ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి.స్థానిక ఐటీ మినిస్టర్ దుద్దిల్ల శ్రీధర్ బాబు నేతృత్వంలో మంథని నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా ముందుకు సాగు తుండగా కీలకమైన చిన్న కాళేశ్వరం పనులకు అడుగులు పడుతున్నాయి. ఈ నేపథ్యంలోనే మంథని నియోజకవర్గ పరిధిలోని 63 గ్రామాలను సస్యశ్యామలం చేయగల చిన్న కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో మిగిలిపోయిన పనులను పూర్తి చేసేందుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. 2007లో ప్రారంభమైన ఈ ప్రాజెక్టు పనులు ఇప్పటిదాకా 75శాతం పూర్తవ్వగా ఐటీ పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చొరవతో రాష్ట్ర ప్రభుత్వం ఈ ఎత్తిపోతల పథకాన్ని తక్షణం పూర్తి చేయాలసిన ప్రాజెక్టుల జాబితాలో చేర్చింది.

## మంత్రి ఉత్తమ్ తో శ్రీధర్ బాబు భేటీ

శనివారం ఎర్రమంజిల్ జలసౌధలో నీటి పారుదల, పౌరసరఫరాల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,ఐటీ, పరిశ్రమల మంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి పలు అంశాలపై చర్చించుకున్నారు. అనంతరం చిన్న కాళేశ్వరం (ముక్తేశ్వర) ఎత్తిపోతల పథకం పనులకు రూ.571.57 కోట్ల పరిపాలన అనుమతి లభించినట్టు సమీక్ష అనంతరం మంత్రి శ్రీధర్ బాబు అధికారికంగా వెల్లడించారు.మొత్తం 45 వేల ఎకరాలకు సాగునీరు, అర టీఎంసీ నీటిని మంచి నీటి సరఫరా కోసం వినియోగించనున్నట్లు శ్రీధర్ బాబు స్పష్టం చేశారు.గోదావరి నుంచి అప్రోచ్ కెనాల్ ద్వారా నీటిని తరలించి కన్నెపల్లి వద్ద ఒకటో పంప్ హౌజ్ ద్వారా 4.2 టిఎంసీల నీరు దిగువన రెండో పంప్ హౌజ్ కు నీరు సరఫరా అవుతుంది. మొదటి పంపు హౌజ్ సెకనుకు 600 క్యూబిక్ ఫీట్ల నీటిని ఎత్తిపోస్తుంది. అక్కడి నుంచి మందిరం చెరువు, ఎర్ర చెరువుకు నీటి సరఫరా జరుగుతుంది. మిగిలిన నీరు రెండో పంపు హౌజ్ కు చేరుతుంది. కాటారంలో ఏర్పాటు చేసే రెండో పంపు హౌజ్ ద్వారా గారెపల్లి, పోలారం, తాండ్ర, యెల్లాపూర్, కొత్తపల్లి, రుద్రారం, ధన్వాడ, ఆదివారం పేట, గుమ్మలపల్లి, వీరాపూర్, గూడూర్ చెరువులకు గోదావరి జలాలు చేరతాయి. ఈ పథకంలో భాగంగా ఎర్ర చెరువు సామర్థ్యాన్ని పెంచుతారు. వరదకు తెగిపోయిన రుద్రారం చెర్వు గండిని పూడ్చి బలోపేతం చేసే పనులు కూడా పూర్తి కావచ్చాయి.

## రెండేళ్లలో పూర్తి చేయడమే లక్ష్యం

రానున్న రెండేళ్లలో చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేసి చెరువుల ద్వారా సాగునీరు అందించాలని నీటి పారుదల శాఖ లక్ష్యంగా పెట్టుకుంది. శ్రీరాంసాగర్ నీటితో 28 వేల ఎకరాల ఆయకట్టు ప్రస్తుతం మంథని నియోజకవర్గంలో శ్రీరాంసాగర్ జలాలతో 28,800 ఎకరాలకు సాగునీరు అందుతోంది. డి-83 డిస్ట్రిబ్యూటరీ కెనాల్ ద్వారా గుండారం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ లోకి గోదావరి జలాలు చేరుకుంటాయి.అక్కడి నుంచి 24 మైనర్ కాల్వల ద్వారా మొత్తం 28.800 ఎకరాలకు సాగునీరు అందేది. కాలక్రమేణా మైనర్లలో పూడిక చేరడం లాంటి పలుకారణాల వల్ల నిర్దేశిత ఆయకట్టుకు నీరు అందడం లేదు. గుండారం చెరువు నుంచి మైనర్ల చివరి వరకు మరమ్మతులు జరిపి నీటి సామర్ధ్యాన్ని పెంచాలని మంత్రి శ్రీధర్ బాబు శ్రీరాంసాగర్ ఇంజనీర్లను ఆదేశించారు.



# పోలీస్ అధికారులకు రివార్డులు

- అత్యధిక కన్విక్షన్ రేట్ గా మహబూబాబాద్ జిల్లా
- గంజాయి కేసులో 11 కన్విక్షన్స్, 39 మందికి జైలు శిక్ష

అక్షరదర్బార్, మహబూబాబాద్: హైదరాబాద్ లోని డీజీపీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన రివార్డ్ మేళాలో రాష్ట్ర వ్యాప్తంగా గంజాయి కేసుల్లో ఎక్కువ కన్విక్షన్స్ మహబూబాబాద్ జిల్లాకు వచ్చిన దృష్ట్యా డీజీపీ జితేందర్ మహబూబాబాద్ రూరల్ సీఐ సరవయ్య, మరిపెడ ఎస్ఐ సతీష్, బయ్యారం ఎస్ఐ తిరుపతికి రివార్డ్స్ అందజేశారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లాలో గంజాయి కేసులకు సంబంధించి ఎక్కువ కన్విక్షన్స్ రావడం అభినందనీయమని అన్నారు. ఒక కేసులో దోషికి శిక్ష పడాలి అంటే కోర్ట్ డ్యూటీ ఆఫీసర్ నుంచి స్టేషన్ అధికారుల వరకు సాక్షులను ప్రవేశపెట్టడంలో, దర్యాప్తు చేయడంలో ఎంతో శ్రమపడాల్సి ఉంటుంది అన్నారు. గంజాయి కేసుల్లో కన్విక్షన్స్ రావడంలో ప్రతిభ కనపరిచిన అధికారులు, అధికారులకు ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ అభినందనలు తెలిపారు.

# పిడిఎస్ బియ్యం పట్టివేత..

అక్షర దర్బార్, పరకాల : అక్రమంగా పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా డంప్ చేస్తున్నారనే విశ్వసనీయ సమాచారంతో కమలాపూర్, పరకాల పోలీసులతో కలిసి టాస్క్ ఫోర్స్ ఏ సి పి మధుసూదన్ ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ బృందం నడికూడ మండలంలో వరికోల్ శ్రీ రాజేశ్వర పౌల్ట్రీ ఫారం యజమాని బొల్లం జనార్ధన్ రెడ్డి, చర్లపల్లి గ్రామానికి చెందిన బండి శంకర్ వద్ద 25 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. వాటి విలువ 65000/ఉంటుందని అంచనా వేశారు. అదేవిధంగా వరికోల్ గ్రామానికి చెందిన చరణ్ తేజ పౌల్ట్రీ ఫారమ్ యజమాని పిల్లల మల్లి రాజు (33) వద్ద 12 క్వింటల బియ్యం దాదాపు 31,200 విలువ ఉంటుందని అంచనా వేశారు.సదరు ఫారం యజమానులు నడికూడ మండలం చుట్టుపక్కల గ్రామాల నుంచి పీడీఎస్ రైస్ కొనుగోలు చేసినట్టు విచారణలో తేలింది. నిందితులతో పాటు స్వాధీనం చేసుకున్న ఆస్తులను తదుపరి చర్యల నిమిత్తం పరకాల పోలీసులకు అప్పగించారు. ఈ కార్యక్రమంలో స్టార్ స్పోర్ట్స్ సిఐ ఎస్ రాజు, ఆర్ఎస్ఐ భాను ప్రకాష్, పరకాల ఎస్ఐ రమేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



పీడీఎస్ బియ్యాన్ని పట్టుకున్న రెవెన్యూ, పోలీస్ అధికారులు

# పోలీసుల తనిఖీలు

అక్షర దర్బార్,మహాదేవపూర్ :వాజేడు సంఘటనతో అప్రమత్తమైన పోలీసు యంత్రాంగం అటవీ ప్రాంత మండలమైన పలిమేల మండలంలో విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నారు. గోదావరి తీర ప్రాంతమైన వాజేడులో పోలీసులు ఇన్ఫార్మర్ల నేపంతో మావోయిస్టులు దుశ్చర్యకు పాల్పడిన సంఘటన విధితమే కాగా గోదావరి తీరం ప్రాంతమైన పలిమేల మండలం దానికి తోడు అటవీ ప్రాంతం మావోయిస్టు ప్రాబల్య ప్రాంతం కావడంతో మావోయిస్టులు ఈ ప్రాంతంలో సంచరించే అవకాశం ఉందని ముందు జాగ్రత్త చర్యగా పోలీసులు రోడ్ల వెంబడి ఉన్న కల్వర్టిలను, బ్రిడ్జిలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు వాహనాలను తనిఖీ చేసి విచారించి వదిలిపెడుతున్నారు. ఇతనికెల్లో పలిమెల ఎస్సై తమాషా రెడ్డి తో పాటు సివిల్ మరియు టీజీఎస్పీ పోలీసులు పాల్గొన్నారు.



తనిఖీ చేస్తున్న పోలీసులు

# లైఫ్ సర్టిఫికెట్లు అందజేయాలి :డీపీఆర్వో

అక్షర దర్బార్ ,మహబూబాబాద్ : తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమ నిధి నుండి మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు ప్రతి నెల రూ.3వేల చొప్పున పెన్షన్ మీడియా అకాడమి ద్వారా అందించనున్నట్లు మహబూబాబాద్ డీపీఆర్వో రాజేంద్రప్రసాద్ తెలిపారు. జిల్లాలోని జర్నలిస్టుల కుటుంబాలు 2024-2025కు సంబంధించిన లైఫ్ సర్టిఫికెట్లను జిల్లా పౌరసంబంధాల కార్యాలయానికి ఈనెల 26లోపు అందజేయాలని ఆయన కోరారు.

# టెక్నాలజీ వాడుకున్న దొంగలు!

- సాంకేతిక పరిజ్ఞానం ద్వారా చోరీ కోసం రాయపర్తి ఎస్బీఐ ఎంపిక
- పలుమార్లు రెక్కీ నిర్వహించి చోరీకి పక్కా ప్లాన్
- పోలీసులకు సవాల్ గా మారిన ఎస్బీఐ చోరీ కేసు

అక్షరదర్బార్, రాయపర్తి : అందుబాటులోకి వచ్చిన టెక్నాలజీని ప్రతి ఒక్కరు వినియోగించుకుంటున్నారు. ఇది పోలీసులకు ఎంతయితే ఉపయోగపడుతుందో నేరస్తులు కూడా అదే స్థాయిలో వాడుకుంటున్నారు. తాజాగా వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ) బ్రాంచిలో జరిగిన బంగారం చోరీ కేసులో కూడా ఇదే జరిగింది. ఈ బ్యాంకులో బంగారాన్ని అపహరించిన దొంగలు సాంకేతిక పరిజ్ఞానాన్ని వాడుకున్నట్లు తెలుస్తోంది. రాయపర్తి మండల కేంద్రంలోని ఎస్బీఐలో ఈ నెల 18న రాత్రి దుండగులు ప్రవేశించి సుమారు రూ.14 కోట్ల విలువచేసే 19 కిలోల బంగారాన్ని ఎత్తుకెళ్లిన విషయం తెలిసిందే. గ్యాస్ కట్టర్ తో కిటికీలను కోసి బ్యాంకు లోపలికి ప్రవేశించిన తర్వాత సేఫ్టీ లాకర్ ను కూడా గ్యాస్ కట్టర్ తోనే కట్ చేసి లాకర్ లో ఉన్న ఖాతాదారుల బంగారాన్ని అపహరించిన దొంగలు పోలీసులకు ఆధారాలు లభించకుండా జాగ్రత్తలు తీసుకోవడం ప్రస్తుతం సర్వత్రా చర్చనీయాంశమైంది. రాష్ట్రవ్యాప్తంగా సంచలనం కలిగించిన ఈ బ్యాంకు చోరీ కేసు చేదించడం ఇప్పుడు పోలీసులకు ఛాలెంజ్ గా మారింది. ఈ కేసును తీవ్రంగా సీరియస్ గా తీసుకుంటున్న పోలీసులు అనేక కోణాల్లో దర్యాప్తు జరుపుతున్నారు. సంఘటన స్థలంలో లభించిన అగ్గిపెట్టె, ఆక్సిజన్ సిలిండర్ ద్వారా విచారణ సాగుతున్నప్పటికీ కేసులో ఆశించిన పురోగతి లేదని సమాచారం. దాదాపు పది ప్రత్యేక పోలీసు బృందాలు రాయపర్తి ఎస్బీఐ చోరీ కేసులో దొంగలను గుర్తించి పట్టుకునే పనిలో ఉన్నట్లు తెలిసింది.

## - గూగుల్ ద్వారా...

రాయపర్తి ఎస్బీఐ బ్రాంచిలో చోరీకి పాల్పడిన దొంగలు గూగుల్ ద్వారా రాయపర్తి ఎస్బీఐని తమ చోరీ కోసం ఎంచుకున్నట్లు పోలీసులు భావిస్తున్నారు. రాయపర్తి మండల కేంద్రంలోని ఎస్బీఐ ఊరు బయట ఉండగా సెక్యూరిటీ అంతగా లేకపోవడాన్ని దొంగలు గుర్తించినట్లు తెలిసింది. కొన్నేళ్ల క్రితం ఈ బ్యాంకులో చోరీకి ప్రయత్నం జరిగినప్పటికీ కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లలో అధికారులు నిర్లక్ష్యం వహించినట్లుగానే తెలుస్తుంది. బ్యాంకులో సెక్యూరిటీ గార్డ్ ఉండకపోగా రాయపర్తి మండల కేంద్రంలోని సీసీ కెమెరాలు కూడా పనిచేయడం లేదని తెలిసింది. ఈ నేపథ్యంలో విద్యుత్ సరఫరా నిలిపివేసి బ్యాంకులో చోరీకి పాల్పడిన దొంగలు తాము వెళ్ళిపోతూ సీసీ కెమెరాల డీవీడీని కూడా తీసుకెళ్లారు. గూగుల్ ద్వారా తాము రాయపర్తిలోని ఎస్బీఐని చోరీకి ఎంచుకున్న తర్వాత దొంగలు చోరీకి ముందు రాయపర్తి మండల కేంద్రంలో పలుమార్లు రెక్కీ నిర్వహించినట్లు తెలుస్తుంది.